# సమానాంతర జీవితరేఖలు

## ఆకుండి నారాయణమూర్తి

ప్రమోముఖ విషకుంభం!
గోముఖ వ్యాఘ్రం!
లేనిపోని నటన!
మేక వన్నె పులి?....

...ఇటువంటిదా నాభార్య?...అయినా కాకపోయినా ఇలా అనాలి నేను! ఇలా అనమంటాడు మానాన్న!— అంటున్నాను కూడాను!

కేవలం తన స్వార్థంకోసం, తన సౌఖ్యం కోసం, తన ఆనందంకోసం ఇతరుల కష్ట సుఖాలను సానుభూతితో అర్థంచేసుకోనే అలవాటులేదు మానాన్నకి!

నేనర్థం చేసుకుంటే మాత్రమేం ప్రయోజనం? స్వంతంగా ఆలోచించి ఏ సమస్యనూ ధైర్యంగా సవ్యంగా పరిష్కరించే శక్తి నాలో లేదు!—

ఇక నాతల్లి విషయం!— మతి స్థిమితం లేని మనిషది. ఆవిడకి బుద్ధి జ్ఞానం ఉంటాయనుకోడం అవివేకం!......

కానీ ఆ కమలకు అంటే నాభార్యకన్న మాట; దానికయినా బుద్ధీ జ్ఞానం ఉండొద్దూ??

ఇంతకీ తప్పెవరిదీ అని?...

పుట్టింటికి పురిటికని వెళ్లి అప్పుడే రెండు సంవత్సరాలయింది?— పిల్లడికి మాట్లాడే వయస్సొచ్చింది. అయినాసరే రావడానికింకా దానికిష్టంలేదు!— మాది తగిన స్త్రీ దక్షతలేని కుటుంబమనేవిషయం దానికి బాగా తెలుసు!— తెలిసీకూడా ఈవిధంగా ప్రవర్తిస్తే క్షమించొచ్చా?

పంపించేయమని ఎన్ని ఉత్తరాలు వ్రాసినా ఏవో కారణాలను తెలియజేస్తూ కాలక్షేపం చేస్తున్నారు కదా అని మా తమ్ముణ్ణి పంపించేను ఎలా అయినా కమలను తీసుకొచ్చేయమని! పంపించడం లేదు సరికదా అర్థం పర్థం లేకుండా మాట్లాడేరు దాని వాళ్లంతా!— మా అమ్మను మా ఇంట్లోంచి ఇంకెక్కడికయినా పంపించేస్తే కమలను పంపిస్తారట!— లేకపోతే పంపించరట!

ఎంతఘోరం!......ఇంత ఘోరమయిన కోరిక ఇంకోటేదయినా ఈ లోకంలో ఉందా అని?... నన్ను కని పెంచి పెద్దవాణ్ణిచేసిన నాతల్లిని ఈ అవసల్లో, ఈ వయస్సులో వాళ్ళపిల్ల సౌఖ్యం కోసమని ఎక్కడికయినా పంపించేయాలట!—

నిజమే మా అమ్మ పిచ్చిదే!...కాదనడం సాహసమే. ఆవిడ పిచ్చి చేష్టలు ఒక్కొక్కప్పుడు ప్రమాదకరంగా కూడా ఉంటాయి! విశేషం ఏమిటి అంటే తమకన్న పిల్లల్నెవరినీ ఏమీ అనదు! తన పిల్లలమీద ఈగ వ్రాలినా వప్పుకోదు!— కాపరాని కొచ్చిన తొలిరోజుల్లో కమలను కూడా ఏమీ అనేదికాదు. ఏనో తనలో తాను గొణుక్కుంటూ ఎవరినో ఒకర్ని తిట్టుకుంటూ ఉండేది— కమలకూడా మా అమ్మ పిచ్చి చేష్టలకు చాలా వరకూ అలవాటు పడింది. కానీ ఆ మధ్య అంటే కమల కడుపుతో ఉన్న రోజుల్లో మా అమ్మకి కాస్త పిచ్చెక్కువయింది. రోకలి, రుబ్బుడు పాత్రం, కత్తిపీట ఇత్యాదివి పట్టుకొని దాన్ని చంపుతానంటూ ఆర్భాటం చేసింది నేనూ మానాన్న అడ్డుకున్నాం! అరకమయిన మా అమ్మపిచ్చి చూసేసరికి కమలకు బెంగాభయంపట్టుకున్నాయి. భయం ఉంటే

~~[illegible]~~

మా నేసి ఎన్నాళ్లిలా పుట్టింటిలో కూర్చుంటుంది? ఇలా పుట్టింటిలో కూర్చుంటే దానికి మాత్రం ఏం గౌరవముంటుంది? పరిస్థితుల నర్థం చేసుకొని ఎలానో ఓలా సర్దుకుపోడం సబబు!

అయితే ఒకటి!...కమల దృష్టిలో నేనాలోచించడం కూడా ధర్మం!

ఏ ముహూర్తాన్నయితే కమల మా ఇంట్లో కాలుపెట్టిందో ఆనాటినుంచి దాని మనస్సుకు శాంతి లేదు.

బండెడు చాకిరీ చెయ్యవలిసే బాధ్యత దాని ఒక్కతె మీదే పడింది. ఆ చాకిరికి తోడు మానాన్న చాదస్తం మరింత బాధ కలుగజేసుకుంటుంది! ఇద్దరు ఆడబొట్టెలు ఇద్దరు మరుదులూ పిచ్చి అత్తగారు సనాతనాచారాలకు విలువనిచ్చే మామగారు నేను దానిమీద అధికారం చెలాయించడం మొదలు పెట్టేము.

కమల ఏమంత పెద్దదికాదు!— కాపరాని కొచ్చేసరికి పదిహేనేళ్ల వయస్సు. ఏమంత బలమయినది ఆరోగ్యమైనదీ కూడా కాదు. వాళ్ళపుట్టింటిలో అంతవరకూ భారీపనేది చేసుండలేదు. మా అత్తగారు దానికే పనీ చెప్పేదికాదు. పుట్టింటిలో ఎంతో ముద్దుగా పెరిగింది. కానీ మాయింట్లో కాలుపెట్టిన దగ్గరనుంచి దాని జీవిత విధానమే మారిపోయింది.

మా పెద్ద చెల్లెలు మాణిక్యం కూడా రమారమి కమల ఈడుదే. దానికన్నా ఓరెండేళ్లు చిన్నది మారెండో చెలిరత్నమ్మ. మా అక్కయ్యకి పెళ్లయి ఆరేళ్ళయింది. భర్త దగ్గరది హాయిగా ఉంది. ప్రస్తుతం ఇంటి దగ్గరున్న నా చెల్లెళ్ళిద్దరూ చదువులు వెలగబెడుతున్నారు. అంచేత ఇంటికిసంబంధించిన ఏ ఒక్కపనీ చెయ్యకూడదని వాళ్ళ భావం. అదీకాక వాళ్ళందరికీ చాకిరీ చెయ్యడానికే నేను కమలను పెళ్లాడేనని వాళ్ల దృఢ విశ్వాసం!— "వదినా మంచినీళ్లు వదినా నా పెన్ను ఎక్కడుందో వెతుకు!...నా





జామ్-బక్
శమనపర్చి మాన్పును!

మీరు జామ్-బక్‌ను వాడితే తరువాత మంట పెట్టదు, ఎందుకనగా, దానిలో ఎన్నబడిన మూలికా అంటునిరోధక ఓషధులు గలవు. చర్మవాపులకు, తలగడ్డి వాట్ల నొప్పులకు, లోక ప్రసిద్ధయిన జామ్-బక్‌ను వాడండి. ఆయింట్‌మెంటు జామ్-బక్‌తో మీకు తక్షణ శమనము గలుగును. దీనిలో ఇంతు క్రొవ్వులు నూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.

చర్మ వ్యాధి నివారణకు, చర్మ సౌందర్యమునకు, ఒక్కటే — జామ్-బక్ జిగటగా లేని ఔషధ క్రీమ్‌ను వాడి చూడండి.

Zam-Buk



జామ్-బక్
మూలికా బామ్
మరియు
ఔషధ క్రీమ్

ఇవి మందుల వ్యాపారు లందరివద్దను దొరకును.
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి.
సోల్ ఏజెంటు: దాదా & కో.
86, నైనప్పనాయక్ వీధి, మద్రాసు-1.

# ★ సమానాంతర జీవితరేఖలు ★

"పరికిణీ చిరిగిపోయింది. కుట్టు. నా వోణీ తడిపి ఆరవేయి!" ఈ విధంగా పనులు పురమాయిస్తూ, కమలను క్షణం

సమానాం—2

సేపయినా విశ్రాంతి తీసుకోనిచ్చేవారు కాదు. కుదురు పైనున్న బిందెలోని మంచినీళ్ళు వాళ్ళు తీసుకోలేరూ?—పరికిణీ కుట్టుకోలేరూ?...స్నానం చేసి బట్టలు ఉతుక్కోలేరూ?—తెగులా?... సంకటమా?

పొరపాటున ఏ పనినయినా కమల వాళ్ళకు చెపుతే మొదట మా నాన్నకు పిచ్చెక్కిపోయేది. "అత్తవారింటికి పోతే వాళ్ళకెలానూ పని తప్పదు. పుట్టింటిలోనయినా కులాసాగా ఉండనీ!...అయినా వాళ్ళు చదువుకుంటున్న పిల్లలు. వాళ్ళ చదువులు పాడయిపోతాయి!" అని గొణిగేవాడు. మా నాన్న గొణుగుడు వినేసరికి మా అమ్మ పిచ్చి మరీ ఎక్కువయిపోయేది! "కుంటముండా!—చంపుతాను. నరుకుతాను. నా కూతుళ్ళకు పని చెపుతావటే?" అని విజృంభించేది మా అమ్మ. కిక్కురు మనకుండా చెప్పినట్టు పనిచేసేది కమల.

ఇంతకీ నేనూ చేతకాని దద్దమ్మనయిపోయేను. ఎవర్ని మాత్రం ఏం అనగలను?—మా అమ్మకి మతి చెడి అంతా పదేళ్ళయింది. మా అమ్మకు మతి చెడడానికి ఓ రకంగా మా నాన్నే కారకుడని నా భావం—సరే!—ఇప్పుడా విషయం అప్రస్తుతం. ఇంతకీ చెప్పొచ్చేదేమిటి అంటే మా అమ్మ పిచ్చిది కావడంవల్ల నేనన్ని విధాలా దురదృష్టవంతుణ్ణయిపోయేను. నా అన్నయ్యలు ముగ్గురూ ఓ రకంగా అదృష్టవంతులేననీ చెప్పాలి. ఒకడు బీహారు రాష్ట్రంలోనూ, మరొకడు మధ్యప్రదేశ్ లోనూ, ఇంకొకడు అస్సాములోనూ ఉద్యోగాలు వెలగబెడుతున్నారు. హాయిగా ఆనందంగా వాళ్ళ పెళ్ళాలతోనూ పిల్లలతోనూ కులాసాగా కాలక్షేపం చేస్తున్నారు, ఏ బాదరబందీ లేకుండా!—

కానీ నాకా అదృష్టం ఈ జన్మకిక ఉండదేమో! నా చదువు పూర్తయిన వెంటనే, నేనూ ఏ రైల్వే ఉద్యోగం కోసమయినా ప్రయత్నించి ఆంధ్ర దేశానికి చాలా దూరంలో కుదురుకున్నట్టయితే ఈనాడీ విధంగా నా పరిస్థితుండేది కాదేమో. అదీ కాక నేనీ బి. ఇ. డి. ట్రయినింగ్ అయుండకపోతే, నా జీవితం మరోవిధంగా ఉండేది. మా స్వంత ఊరయిన 'బొబ్బిలి' సంస్థానం హైస్కూలులో సైన్సు అసిసెంటు ఉద్యోగం నాకెర్మకాలి దొరికింది. ఇదే స్కూలులో ముప్పది సంవత్సరాలు సెకండరీ గ్రేడు మేష్టరుగా పనిచేసి మా నాన్న రిటైరయినాడు. ఈ ఊళ్ళో ఇల్లూ వాకిలీ సంపాదించేడు. ఈ ఊరు విడిచి పెట్టడానికి మా నాన్నకు సుతరామూ ఇష్టం లేదు!—చస్తే ఈ ఊళ్ళోనే చావాలని మా నాన్న సంకల్పం.

పోనీ తన మానాన తను 'రామా' 'కృష్ణా' అనుకుంటూ ఓ మూల కూర్చుంటే ఎవరికీ బాధలేదు. మా నాన్న దృష్టిలో నేనో ఆరేళ్ళ కుర్రాడిని??—చెప్పకుంటే సిగ్గుకూడాను. నెల అయేసరికి నాకొచ్చే జీతాన్ని రూపాయిలు అణా పైసలతో సహా మా నాన్న చేతికిచ్చేయాలి. లేకపోతే వస్తుంది యుద్ధం?—"వెధవా.—నిన్ను ఇంతవరకూ చదివించి ఇంత ప్రయోజకుడిగా చేసేను. మరచిపోకు!—విశ్వాస ఘాతకుడుగా మారకు!" అంటాడు. దాంతో నా నోరుబంద్!—ఇదే నాలోని దౌర్బల్యం!—గట్టిగా జవాబిచ్చేస్తే నోరుమూసుకొని ఊరుకుంటాడు. కానీ మా నాన్నని ఎదిరించే ధైర్యం నాకు లేదు—"నా పెళ్ళానికి చీర కొనాలి నాన్నా డబ్బియ్యవూ?—రిబ్బను కొనాలి, ఓ బేడ ఇయ్యవూ?" ఈ విధంగా అడుక్కునే పరిస్థితి నాది. ఏం చెయ్యమంటారు?-ఇదంతా నా మానసిక దౌర్బల్యం!

అందరి పైనా పెత్తనం చెలాయించాలని మా నాన్న కోరిక. ఆ కోరికను కాదని ఎదిరించే దమ్ము నాకు లేదు. అంచేతే ఈ అవస్థంతాను!—

నేనంటే గతిలేక సహిస్తున్నాను గానీ అది ఎంతకాలమని సహిస్తుంది?-మరి సహించలేకపోయింది కమల!-ముఖ్యంగా మా అమ్మ దానికంటికో మృత్యుదేవతలా అగుపించుంటుంది.

పురిటికని పుట్టింటికి వెళ్ళినది ఇంతవరకూ రాలేదు-ఆఖరికి నేనే బయలుదేరేను; దాన్ని తీసుకురావడానికి!

నా మామగారు, అత్తగారు చాలా నిక్కచ్చిగా చెప్పేసేరు; "మీ అమ్మ పిచ్చి మా పిల్ల జీవితానికి ప్రమాదాన్ని తెచ్చేదిగా ఉంది. అంచేత మీ అమ్మగారిని మరెక్కడికయినా పంపించేస్తే, మా పిల్లను పంపిస్తాము!" అని.

"మా అమ్మకసలు పిచ్చే లేదు. ఏదో మందమతిది!...అంతే. ఆవిడ ఎవర్నీ ఏమీ అనదు. మీ కమలే మా అమ్మనీ, చెల్లెళ్ళనూ, తమ్ముళ్ళనూ కొట్టేది. అసలు మీ పిల్లకే పిచ్చి! అని దబాయించాను. మా నాన్న అలా దబాయించమన్నాడులెండి!

"అంతలా, మీ వాళ్ళందరినీ కొడుతూ తిడుతూ మీపై అధికారం చెలాయించేటంతటి ధైర్యం. అవకాశం మీ ఇంట్లో మా పిల్లకుంటే ఇక్కడుండే ఉండదు నాయనా!_మీ అందర్నీ తన గుప్పిట్లో పెట్టుకొని హాయిగా అక్కడే ఉండేటందుకిష్టపడేది. ఈ అవస్థంతా ఎందుకు చెప్పు?" అంది మా అత్తగారు.

..."మా చెల్లెల్ని మా యింట్లో ఉంచుకొని పోషించడం మాకేం సరదా అనుకున్నారేమిటి? సగానికి నెలకు నలభై రూపాయలు దాని కోసం ఖర్చు చెయ్యడంవల్ల మాకేం లాభముంటుందనుకుంటున్నారేమిటి?—దాని సేఫ్టీకి అక్కడ సెక్యూరిటీ లేదు కాబట్టే పంపించడం మాకిష్టం లేదు!-దాని జీవితానికక్కడ ఏ ప్రమాదమూ వాటిల్లదని వ్రాతమూలకంగా హామీపడగలరా?-అలా హామీపడితే ఇప్పుడే పంపిచేస్తాము!-అది బతికి బాగుండాలనీ. సుఖంగా ఉండాలనీ ఇన్ని వేలూ కుమ్మరించి మీకిచ్చేం!—తెలుసా?! అంతేనే గానీ మీ అమ్మకి బలి చెయ్యడానికివ్వలేదు!-తమరూ చదువుకున్న వారే; అర్థం చేసుకోండి!-పెళ్ళాం అంటే మీకమ్ముడుపోయిన బానిస కాదు. ఇది ఇరవయ్యో శతాబ్దం ఉత్తరార్థభాగం!-మరిచిపోకండి-" అని మా బావమరిది అన్నాడు.

"మా వదినలెవ్వరూ మా అమ్మగురించెన్నడూ ఈ విధంగా అనలేదు!" అన్నాను.

"ఎందుకంటారు?- ఏ బాదరబందీ లేకుండా హాయిగా ఉంటేను!- ఈ మహా

(55-వ పేజీ చూడండి)



జూన్ 1న మద్రాసు గోఖలేహాల్లో భరతనాట్య ప్రారంభప్రదర్శనం ఇచ్చిన బేబీ మాధురి.

# ★ సమానాంతర జీవితరేఖలు ★

బలగాన్నంతటినీ వాళ్ళదగ్గరకు పంపించి ఓ కంటకనిపెట్టి ఉంచండి!— అప్పుడు తెలుస్తుంది వాళ్ళ మంచితనం!— మీ అన్నయ్యలున్నారే తమరూ ఉంటే, మా పిల్లా మీ అమ్మపిచ్చి విషయమై నోరు తెరిచి అడగలేకపోయిందే!—" అని అన్నాడు మా మామ!—

"అంటే మమ్మల్ని వేరయిపొమ్మనికదూ మీ రనేది?"

"అది కాదయ్యా స్వామి!— మీ పిచ్చితల్లిని అక్కడనుంచి పంపించేయమని! మీ వదినలు ఆమె పిచ్చిది కాదని అంటున్నారని కదూ అంటున్నావు; అంచేత వాళ్ళదగ్గరకే పంపించు—"

"ఛీ!— మీరింత అమర్యాదస్తులని ముందే తెలిస్తే మీ పిల్లను చేసుకోకపోయుండేవాడిని!"

"మీ అమ్మ ఇంత పిచ్చిదనే విషయం ముందే తెలిస్తే మా చెల్లిని మీ కిచ్చుండేవాళ్ళం కాదు. మోసపోయి మీ కిచ్చేము. ఇప్పుడూ మేమూ విచారిస్తున్నాము!" అన్నాడు మా బావ.

ఏరకంగా వాదించినా మరిక లాభం లేదన్న సంగతి తేలిపోయింది. చక్కా బయలుదేరి మా ఊరొచ్చేసేను.


ఈ విషయమై తను మనుష్యుల ముందు తగూపెట్టినా మాకే నష్టం. మా అమ్మ పిచ్చి విషయమై ప్రశ్న ఉదయిస్తుంది. మెడికల్ ఎగ్జామినేషన్ చెయించాలని వాళ్ళు పట్టుబడతారు. అప్పుడు మా అమ్మ బాగా పిచ్చిదనే నిజం నలుగురి మధ్యా నిర్ధారణయిపోతుంది. అప్పుడు మరీ చిక్కు పరిస్థితి ఏర్పడుతుంది.

మా నాన్న ధోరణి మరీ వికారంగా మారిందిప్పుడు. "దాన్ని ఒదిలేరా!" అంటున్నాడు. ఏదో చిన్నబొమ్మనుకున్నాడు కాబోలు. స్త్రీరత్నకవసరమయిన చట్టాలన్నీ ఈనాడున్నాయన్న సంగతి మా నాన్నకు బహుశా తెలీదేమో.


ఇంతకీ మా నాన్నకి బుద్ధీజ్ఞానం శూన్యం. నా సుఖంగురించి అతనికే విచారం కలకలేదింతవరకూ. ఒక్క ఇల్లు తప్పిస్తే ఆ ఊళ్లో ఇంకే ఆస్తీ లేదు. ఉద్యోగం అసలే లేదు! పొల్లుకబుర్లు చెప్పుకుంటూ అందర్నీ విమర్శిస్తూ పెద్దపెద్దలను చేరదీసి కుళ్లాలోచనలు చెయ్యడం మా నాన్న దినచర్య.

విషయమంతా తెలిసీ కూడా నా అన్నదమ్ములందరూ కమలనే విమర్శించుతున్నారు. అది రాక్షసట! దాన్ని వదిలేసినా పాపం లేదట!— పెళ్ళాన్ని అదుపాజ్ఞలలో నుంచుకోనే తెలివితేటలు నాకు లేవుట! అంచేతే దాని కంతలా కొమ్ములొచ్చేయట—! ఏం?— ఈ కుటుంబం అంతటి మీదా అంత అభిమానం ఏదుస్తే ఈ బలగాన్నంతటినీ తర్లించుకు పోకూడదూ?. తమ పెళ్ళాలచేత చాకిరీ చేయించకూడదూ?— అందుకు మాత్రం ఇష్టపడరువాళ్లు తెగ స్వార్థపరులు వాళ్లు!

ఇంతకీ మా నాన్న అక్కడి కెళ్ళడానికిష్టపడడు. మా అమ్మని పంపించడు. అంతా నా పీకకు ఉరిలా తగులుకున్నారు... నన్ను చంపి, తను చస్తాడు. మా అన్నయ్యల దగ్గర మా నాన్న ఆటలేవీ సాగవు. మా అమ్మని కూడా కట్టుబాట్లలో ఉంచుతారు వాళ్ళు! వాలాగ నెలా అయేసరికి వాళ్ళ జీతాలను తెచ్చి మా నాన్న చేతిలో గుమ్మరించరు. ఏదో వేళకింత తిండి పడేస్తారు. అది తిని నోరు మూసుకొని కూర్చోవలిసిందే. వాళ్ళ దగ్గర తమకేమీ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలుండవు అంచేతే మా నాన్న ఏ పరిస్థితిలోనూ వాళ్ళ దగ్గర కెళ్ళడానికి కిష్టపడడు.



అజంతా గుహాల బాహ్యస్వరూపం
—ఫొటోలు: నిమ్మగడ్డ బాబు రాజేంద్రప్రసాద్]



అజంతా గుహలున్న కొండలు; వాటిమీది చిట్టడవి



విశాఖపట్నంలో ఇటీవల జరిగిన నాటక పోటీలలో బహుమతి తెచ్చుకున్న బాలనటి బేబీ రత్నపాప

# సమానాంతర జీవితరేఖలు

ఏం!- మా అమ్మా నాన్నా మా పెద్దక్కయ్య దగ్గర కెళ్ళి ఉండరాదూ? చెల్లెళ్ళూ, తమ్ముళ్ళూ నా దగ్గరుండి చదువుకుంటారు. ఇంతకీ నలుగురి దగ్గరకీ సర్దుకొని తిరుగుతే అందరికీ హాయిగా ఉంటుంది. ఇంతకీ మా నాన్న ఒట్టి మొండి ఘటం!- అతన్ని ఎదిరించి మాట్లాడే ధైర్యం నాకు లేదు.

యదార్థానికి మా అమ్మ ఏకోడలు దగ్గరున్నా ఆ కోడలికి బాధే. నా ఉద్దేశ్యం ఏమిటి అంటే మా అమ్మని మా అక్కయ్య దగ్గరుంచడం అన్ని విధాలా శ్రేయస్కరం, మా అక్కయ్యకు భర్త తరఫున మరెవ్వరూ లేరు. మా బావకూడా చాలా మంచివాడు. ఇనాం బిలు ధర్మమా అని వాళ్ళ భూములన్నీ పోయేయి. చదువూ సంధ్యా లేగు. ప్రస్తుతం ఆర్థికంగా చాలా బాధపడుతున్నాడు. అక్కడ మా అమ్మనుంచి నలుగురన్నదమ్ములం తలో పాతికో పంపుతూ ఉంటే వాళ్ళకకూడా బాగా కాలక్షేపం అవుతుంది. కన్నతల్లి కాబటి మా అమ్మకు హృదయ పూర్వకమయిన సేవచేస్తుంది మా అక్కయ్య. ఈ విషయంలో మా బావకూడా ఏమీ అభ్యంతరం తెలుపడు.

కానీ ఇదంతా జరిగే విషయం కాదు. మా నాన్న ఇలా జరగనివ్వడు

మా నాన్న ధోరణి నన్ను మరింత బాధపెట్టేదిగా ఉంది!- "ఎలా పంపరో చూస్తాను. నువ్వో చాతకాని దద్దమ్మవి; కాబట్టే వాళ్ళకింత అలుసుగా ఉంది. నోటీసిప్పిస్తాను!" అంటున్నాడు.

జీవితంలో అన్ని ఆనందాలనూ అప్పుడే అనుభవించేసేడు మా నాన్న, మా అమ్మ అంటే ఇప్పటికీ మా నాన్నకెంతో ప్రేమ. కానీ ఆరకంగా నేనూ నా భార్యను ప్రేమించడం మా నాన్నకిష్టంలేదు. ఇంతకీ నేను కమలా అన్ని విధాలా దురదృష్టవంతులం. మా నాన్న మా ఇదరి జీవితాలనూ ఎడంచేసి సమానాంతర రేఖా మార్గాలలో విడిచిపెట్టి పెత్తనం చెలాయిస్తున్నాడు.

బహుశా మా యౌవనమంతా ఈ విధంగా అడివిన గాచిన వెన్నెల చందంగా గడచి పోవలిసిందే కాబోలు!— ★

# లోకంతీరు

(10-వ పేజీ తరువాయి)

యంలో—కొంచెం యిబ్బంది పడే స్థితికి వచ్చేశారని వారికి తెలిసిందంటే చాలు—ఒక్క స్నేహితుడు కూడా కనిపించడు! ఊళ్ళోవున్న స్నేహితులు మీ కళ్ళకి కనిపించకుండా తప్పించుకు తిరుగుతారు! పొరుగూళ్ళలోవున్న స్నేహితులు—ఉత్తరంరాస్తే మూడుకోనులు దండగ! వీడి మొహానికి ఉత్తరం కూడా ఎందుకు? అని కూడా అనుకొంటారు! డియర్, డియరెస్ట్ ఫ్రెండ్స్! తెలుసుకోండి ఈ నిజం! కేవలం—మీరు సుఖ, సంతోషాలు అనుభవిస్తున్న సమయంలో అలంకారార్థం మాత్రమే ఈ స్నేహితుల గుంపు! ఈ నిజాన్ని గనక మీరు అర్థంచేసుకో కలిగితే ఎటువంటి వారితో నైనాసరే, ఎంతమందితో నైనా సరే మీరు స్నేహంగా వుండగలరు! ఆ స్నేహం శాశ్వతంగా వుండాలంటే ఇంకో చిన్న రహస్యంకూడా వుంది!

'స్నేహితులని పొగడటం ప్రారంభించాలి కాబోలు?' అనిపిస్తుంది మీకు.

'అదేం కాదులెండి! ఇంద్రుడని, చంద్రుడని, ఘటనాఘటన సమర్థుడని స్నేహితుల్ని పొగడటం—అంతా, తుప్పుపట్టిన మేకులకి, చీలలకి నూనెరాయటంలాంటిది! చేసిన స్నేహం శాశ్వతంగా వుండాలంటే రహస్యం ఒకటి వుందనేది నేను కనిపెట్టిన విద్యేలెండి!

మా ఆవిడకు వనజ, గిరిజ అని ఇదరు స్నేహితులున్నారు. కాని వాళ్ళు ముగురూ కలసి మాట్లాడుకోవటం నేను ఎప్పుడూ



సోదెమ్మాయి!

—ఫోటో: బి. సుందరి, మద్రాసు]

కూడా చూడలేదు! ఒక్కొక సందర్భంలో మా ఆవిడ, వనజ ప్రాణస్నేహితులైపోతారు. మరొక సందర్భంలో వనజ, గిరిజలు కవల పిల్లలై పోతారు! మా ఆవిడతో ఒక్కమాట కూడా మాట్లాడరు! మరింకో సందర్భంలో మా ఆవిడా, గిరిజలు ఒకళ్ళను విడిచి మరొకళ్లు ఒక్క క్షణంకూడా ఉండలేరేమో అనిపిస్తుంది. అయితే, ఆ ముగురిలోనూ ఇద్దరు కలుసుకొన్నప్పుడు, ఆ మూడో వ్యక్తిని గర్భశత్రువులాగే చూసేవాళ్ళు! ఎప్పుడు చూసినా మూడో వ్యక్తిని దూషించటమే మిగిలిన యిద్దరికీ పని! ఈ వ్యవహారం అంతా చూసిన నాకు అసలు రహస్యం అరమయిపోయింది! ఇద్దరుగనక స్నేహంగా వుండాలంటే, ఆ యిద్దరికీ మధ్య ఒక శత్రువు తప్పనిసరిగా వుండాలన్నమాట! అంతెందుకు—! భార్యతో భర్త అన్యోన్యంగా వుండాలంటే భార్యకు ఇష్టంలేని వ్యక్తులనుగురించి—కనీసం ఒక్కరినిగురించి—భర్త ఆ సమానూ విసుక్కొంటూ తిట్టుకొంటూ సంచరించినట్లయితే—ఆ భార్యామణిగారు భర్తను అమాంతంగా, గట్టిగా ముద్దెట్టేసుకొంటుంది! ఎందుకు అంత నవ్వుతారు? నిజమో, అబద్ధమో ప్రాక్టికల్ చేసి చూడండి—మీకే తెలుస్తుంది!

[—వచ్చేవారం మరొకటి]

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at
The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad